
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
శుక్రవారం | 27 | మార్చి | 2026 | పేజీలు : 9

ధర్మం మార్గంలో ముందుకు సాగుదాం

శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హరీష్ రావు



2లో

# ధనాధన్



రేపటి నుండి ఐపీఎల్

రెండు నెలల క్రీడా సంబరం

బెట్టింగ్ కు సై అంటున్న యువత

కాస్త కన్నెయ్యండి అంటున్న తల్లిదండ్రులు

సిద్దిపేట, మార్చి26 (ప్రజాజ్యోతి): మరో పొట్టి క్రికెట్ సమరం షురూ కాబోతోంది. ఇటీవల జరిగిన టి ట్వంటీ విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టు నిలవటంతో రాబోయే ఐపీఎల్ పై అంచనాలు మరింతగా పెరిగాయి. నిన్నటి వరకు భారత జట్టుగా ఒక్కటిగా ఆడిన ఆటగాళ్లంతా వేర్వేరు జట్ల నుండి ఆడుతుండటంతో వారి మెరుపులు కళ్లారా వీక్షించేందుకు క్రీడాలోకం ఎదురుచూస్తుంది. గత సీజన్ లో వైభవ్ సూర్యవంశీ లాంటి మిగతా 2లో..

## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

రూ.60 లక్షలకు పైగా ఆదాయం



2లో



## నేడే స్వామి వారి కళ్యాణం

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం

31న స్వామివారి రథోత్సవం

బ్రహ్మోత్సవాలకు తరలిరానున్న భక్తజనం

8లో

## నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

పుష్టికరమైన ఆహారం వడ్డించాలి

జిల్లా కలెక్టర్ హైమవతి

2లో





## సీసీ కెమెరాలతో నేరాల నివారణ

సిద్ధిపేట రూరల్ , మార్చి 26 ,(ప్రజాజ్యోతి):గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పర్యవేక్షణ సులభమవుతుందని అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ తెలిపారు.సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమల్ ప్రారంభించిన సురక్ష నేత్ర కార్యక్రమం జిల్లాలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రాంపూర్ గ్రామంలో 11 నూతన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీను, గ్రామ సర్పంచ్ కోడూరు మమత రాజు, ఉపసర్పంచ్ అల్లం సాయి చరణ్, వార్డు సభ్యులు, విలేజ్ పోలీస్ ఆఫీసర్ సుభాష్ రెడ్డి, సీసీటీవీ కోఆర్డినేటర్ ఎం. రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మం మార్గంలో ముందుకు సాగుదాం

### శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట , మార్చి 26, (ప్రజాజ్యోతి ): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారు జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరామ నవమిని భక్తి, శ్రద్ధలతో మాత్రమే కాకుండా ధర్మబద్ధమైన జీవన విధానానికి మార్గదర్శకంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.శ్రీరాముడు సమాజానికి బాధ్యతతో ఎలా జీవించాలో తన ఆచరణ ద్వారా చూపించిన మహానుభావుడన్నారు. హక్కుల కోసం పోరాడటం కంటే బాధ్యతను నెరవేర్చడం గొప్పదనే సందేశాన్ని రామతత్వం అందిస్తుందని, కష్టసమయంలో ఒకరికి ఒకరు తోడుగా నిలవాలనే భావన సీతాతత్వం మనకు నేర్పుతుందని వివరించారు.ప్రతికూల పరిస్థితుల్లోనూ మనోధైర్యాన్ని కోల్పోకుండా, ధర్మపథంలో నిలిచి విజయం సాధించిన శ్రీరాముని జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు. సీతారాములు మానవాళికి ధర్మసంస్థాపనకు నిలువుటద్దాలుగా నిలిచారని తెలిపారు.శ్రీరాముని కృపతో రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని, ఈ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అలాగే అభివృద్ధి విషయానికొస్తే, కెసిఆర్ నాయకత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధికి శాశ్వత గుర్తుగా నిలిచిందన్నారు. మండుటెండల్లోనూ పచ్చని పంటలతో రైతుల జీవితాల్లో వెలుగు నింపిన ఈ ప్రాజెక్టు, తెలంగాణ ఉన్నంతకాలం గుర్తుండిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా ఎదిగి, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణకు గులాబీ జెండా శ్రీరామ రక్షగా నిలిచి ప్రజల సంక్షేమాన్ని కాపాడుతోందని అభిలాషించారు. శ్రీరామ నవమి సందర్భంగా జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని, ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

### గజ్వేల్ న్యూరో భానుప్రకాశ్



గజ్వేల్, మార్చి 26 (ప్రజా జ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యం అని గజ్వేల్ న్యూరో ఆస్పత్రి భానుప్రకాశ్ అన్నారు.గజ్వేల్ రన్నర్స్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న నిర్వహించనున్న గజ్వేల్ ప్రోమో రన్ కు తన వంతుగా రూ.25 వేలు అందించనున్నట్లు తెలిపారు. గజ్వేల్ పట్టణంలో నిర్వహించనున్న 5కే రన్, 10కే రన్ లో ఆసక్తి గల యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, ప్రజలు, సీనియర్ సిటిజన్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వారితో రన్నర్స్ యూత్ సభ్యులు నిఖిల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, దుంబాల లింగారెడ్డి, కరుణాకర్, మధుసూదన్ రెడ్డి, కోటె స్వామి, రాజు, ప్రభాకర్, నరేందర్, సంతోష్, కన్నా సంగెపు, కిరణ్, శ్రీనివాస్, రామకృష్ణ, గజ్వేల్ న్యూరో ఆసుపత్రి పీఆర్ఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ధనాధన్

మొదటి పేజీ తరువాయి..

అద్భుత ఆటగాడు ప్రపంచ యవనిక కు పరిచయం కావటం...స్థిరంగా తన సత్తాను చాటుతూ జాతీయ జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తున్నాడు.ఈ సీజన్ లోనూ సత్తా చాటి జాతీయజట్టులో బెర్త్ ఖాయం చేసుకునేందుకు చేసే విన్యాసాలను తిలకించేందుకు క్రీడాలోకం సిద్ధమవుతోంది. ఒక వైపు నాన్ స్టాప్ వినోదాన్ని పంచె తంతు ఒక వైపు ఉంటే మరోవైపు ఎంతో మంది యువకులు బెట్టింగ్ లకు పాల్పడుతూ సర్వస్వం కోల్పోతున్నారు. గత సీజన్ లో బెట్టింగ్ కు అడ్డాగా నిలిచిన సిద్దిపేటలో ఈ యేడు కూడా అందుకు సంబంధించిన ఏర్పాట్లు సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు.

### ధనా ధన్.....

ఇటీవల కాలంలో టి ట్వంటీ విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టులోని అభిషేక్ శర్మ, ఇశాంత్ కిషన్, తిలక్, సంజూ లాంటి ఆటగాళ్లతో పాటు ధోని, రోహిత్, కోహ్లీ లాంటి ఆటగాళ్ల ఆటను నేరుగా చూసేందుకు క్రీడాలోకం ఎదురుచూస్తున్నారు.

### బెట్టింగ్ లకు ఎదురుచూపులు....

ఇక వైపు క్రీడాభిమానులు అభిమాన ఆటగాళ్ల విన్యాసాలను చూసేందుకు సిద్ధమవుతుంటే ఇదే రీతిలో బెట్టింగ్ రాయుళ్ళు సైతం ఎప్పుడెప్పుడు టోర్నీ షురూ అవుతుందా అని ఎదురుచూస్తున్నారు.గత సీజన్ లో వందల మంది



యువకులు బెట్టింగులో సర్వం నష్టపోగా, ఈ యేడు అలాంటి పరిస్థితి పునరావృతం అయ్యే అవకాశం కనిపిస్తోంది..

### జర దృష్టి పెట్టండి....

బెట్టింగులో సర్వం పోగొట్టుకున్న యువకులు ఇక ఐపీఎల్ కోసం ఎదురుచూస్తున్నారు. ఎంజాయ్ కోరుకునే వారితో పాటు అనేక రకాలైన కార్యక్రమాలు ఏర్పాటు చేసే పనిలో పడ్డారు నిర్వాహకులు. తల్లి తండ్రులు ఐపీఎల్ మ్యాచులు,యువత ప్రవర్తన కోసం మార్గాలను కోరుకుంటున్నప్ప టికి వారిలో మార్పు రావాలంటున్నారు. సిద్దిపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో బెట్టింగ్ ల ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ ఎంజాయ్ చేసేందుకు రెడీ అవుతున్న వేళ పోలీసులు కూడా సరైన సమయానికి స్పందించాలంటూ కోరుతున్నారు.

# మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

కొమురవెల్లి, మార్చి 26 (ప్రజా జ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం రోజు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 13 రోజుల హుండీ ఆదాయం నగదు: రూ.60,82,771/-మిశ్రమ బంగారం: 36 గ్రాములుమిశ్రమ వెండి: 2 కిలోలు 900 గ్రాములువిదేశీ కరెన్సీ: 127 నోట్లు వచ్చుఅయి హుండీ లెక్కింపులో శివ రామకృష్ణ భజన మండలి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ డి. కృష్ణ ప్రసాద్, కే. రవి కుమార్, సిద్దిపేట శరభేశ్వర దేవాలయం





ఈఓ సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, ఆర్. సుదర్శన్, పర్యవేక్షకులు ఎన్. చంద్రశేఖర్, స్థానాచార్య పి. మల్లయ్య, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది, అర్చకులు, పోలీస్ సిబ్బంది, స్వర్ణకారుడు నర్సింహాచారి, ఎస్బీఐ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా హుండీ ఆదాయం భారీగా సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.

## నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

### పుష్టికరమైన ఆహారం వడ్డించాలి

### జిల్లా కలెక్టర్ హైమవతి

దౌల్తాబాద్, మార్చి 26: (ప్రజా జ్యోతి) హాస్టళ్లలో ఉండి చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పుష్టికరమైన ఆహారం అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామంలోని మహాత్మా జ్యోతిభా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను





ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వడ్డిస్తున్న వంటలను పరిశీలించి పాలకూర సరిగా వండక పోవటం పట్ల వంట వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూరలలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికారమైన ఆహారం తప్పకుండా అందించాలన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణం కలియతిరిగగా ప్రిన్సిపల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న మరుగుదొడ్ల సమస్యను వివరించగా కలెక్టర్ స్పందించి ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులు త్వరలోనే పరిశీలించి నిర్మాణం చేపట్టేలా చూస్తామన్నారు. విద్యార్థుల ప్రవర్తనా నియమావళిని ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలించి వారిలో మంచి మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు.

# ప్రజారక్షణకు తొలి ప్రాధాన్యత

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

## ఏసీపీ రవీందర్ రెడ్డి

సిద్దిపేట,మార్చి 26(ప్రజాజ్యోతి):-ప్రజల రక్షణ తొలి ప్రాధాన్యతగా పోలీసు వ్యవస్థ పని చేస్తుందని సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు పట్టణంలోని 15 వ వార్డు ఇమాంబాద్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పట్టణ వన్ టౌన్ సిఐ వాసుదేవ రావు, స్థానిక కౌన్సిలర్ పాతూరి సులోచన శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద నేత్రాలతో సమానమని, జిల్లాను నేరరహిత జిల్లాగా మార్చే క్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచనల మేరకు సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు





చేయటమే కాకుండా వాటన్నింటిని పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి అను సంధానం చేయటం మూలంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలు తగ్గటమే కాకుండా, ప్రతి విచారణ లో పారదర్శకత ఉంటుందన్నారు. పదేండ్ల క్రితం నుండి నిఘా వ్యవస్థ పటిష్టం అవుతూ వస్తుందని, కెమెరాలు ఉంటే దొంగ తనాలు కూడా తగ్గుతాయన్నారు.జరిగిన విషయాన్ని జరిగినట్లుగా నిజం చెప్పేవి కెమెరాలు మాత్రమే అని, రోడ్డు ప్రమాదాల్లో అసలు నేరస్థులు ఎవరో కనిపెట్టే అవకాశం సీసీ కెమెరాల ద్వారా కల్పిస్తుందన్నారు. డ్రగ్స్, బెట్టింగ్ ల బారిన పడి యువత విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటు న్నారని, ఇప్పటికైనా యువత చెడు వ్యసనాలను వదిలి మంచి మార్గంలో పయనించి సామాజ బాగుకోసం పాటుపడే పౌరులుగా మారాల్సిన అవసరం ఉందన్నారు.అంతకు ముందు సీసీ కెమెరాల పర్యవేక్షణకు అవసరమైన మానిటరు అందించిన మధుసూదన్ రెడ్డిని పలువురు అభినందించారు.

## రైతులకు 18 గంటల కరెంట్ ఇవ్వాలి: వంటేరు ప్రతాపరెడ్డి



కొండపాక మార్చి 26( ప్రజా జ్యోతి):- కుకునూరు పల్లి మండలం మెదనీపూర్ సబ్‌స్టేషన్ వద్ద రైతులకు 18 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేవి రవీందర్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. ప్రస్తుతం ఇస్తున్న 12 గంటల కరెంట్ సరిపోవడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు 18 గంటల ఉచిత నాణ్యమైన కరెంట్, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకుని 18 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తర్వాత డీఈకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో దేవి రవీందర్, ఆకుల భద్రప్ప, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు



చిన్నకోడూరు, మార్చి 26,(ప్రజా జ్యోతి): తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని అల్లిపూర్ సర్పంచ్ కుంబాల మణెమ్మ కోరారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కప్పెర రమేష్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్లిపూర్ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెద్ద మొత్తంలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు, విశాలమైన తరగతి గదులను నిర్మించి నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు

## చేర్యాల పట్టణ అభివృద్ధికి సహకరించండి

### సకాలంలో పన్నులు చెల్లించండి

చేర్యాల, మార్చి 26(ప్రజాజ్యోతి): చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ పౌరులు మరియు పన్ను చెల్లింపుదారులు తమ బాధ్యతగా పన్నులను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, పెండింగ్లో ఉన్న అన్ని రకాల పన్నులను తక్షణమే చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పౌరుల సౌకర్యార్థం సెలవు దినాల్లో కూడా పురపాలక సంఘ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని కమిషనర్ తెలిపారు. కార్యాలయానికి రాలేని వారు తమ పరిధిలోని వార్డు ఆఫీసర్లు (బిల్ కలెక్టర్ల) ద్వారా కూడా పన్నులు చెల్లించే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు.ఇంటి పన్నులు, నల్లా పన్నులు మరియు లైసెన్స్ ఫీజులను మార్చి 31 లోపు చెల్లించి పట్టణ అభివృద్ధి పనులకు సహకరించాలని ఆయన కోరారు. గడువు ముగిసేలోపు పన్నులు చెల్లించి జరిమానాల నుండి తప్పించుకోవాలని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని గమనించి సహకరిం చాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

తొగుట, మార్చి 26(ప్రజాజ్యోతి):బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం అందజేయడం జరిగిందని తొగుట మాజీ ఎంపీటీసీ సుతారి రమేష్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,శౌఇ యాదవరెడ్డి ల సహకారంతో బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తొగుట మాజీ ఎంపీటీసీ సుతారి రమేష్, బిఆరెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్ లు తెలిపారు. గ్రామానికి చెందిన చింతమడక రాములు కుటుంబ సభ్యురాలికి ఐదు వేలు, సీత మల్లేశం కు తొమ్మిది వేల రూపాయల విలువగల చెక్కులను అందచేశామ ని, బాధిత కుటుంబాలకు అండగా నిలిచి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజే యడానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామోళ్ల అనిల్, ఒర్రె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## చెరువులు-బ్రిడ్జ్ పనులకు నిధుల మంజూరు

సిద్ధిపేట రూరల్ , మార్చి 26 ,(ప్రజాజ్యోతి):సిద్ధిపేట నియోజకవర్గంలో నీటి పారుదల అభివృద్ధికి మూడు కీలక పనులకు ఒక కోటి ఏడు లక్షల ఎనభై ఐదు వేల నిధులు మంజూరయ్యాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు.రాఘవాపూర్- ఇంద్రగూడెం గ్రామాల్లో పల్లె కుంట, మొండి కుంట పునరుద్ధరణకు 48.20 లక్షలు, మిట్టపల్లి గుండ్ల చెరువు ఫీడర్ ఛానల్ వద్ద కొత్త బ్రిడ్జ్ నిర్మాణానికి 47.20 లక్షలు, ముండ్రాయి గ్రామంలోని మెరుపు కుంట శాశ్వత మరమ్మత్తుకు 12.45 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. రైతుల అభ్యర్థనల మేరకు ఈ పనులు ఆమోదించబడినట్లు పేర్కొంటూ, పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు.

## గురుకుల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులు



దౌల్తాబాద్,మార్చ్ 26 (ప్రజా జ్యోతి) మండలంలోని కోనాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి శాతం 100 విజయాన్ని సాధించారు. పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన క్రాంతి, మనస్విని, నీరజ, రేష్వంత్, భానుతేజ అనే ఐదుగురు విద్యార్థులు అందరూ సీట్లు సాధించడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతున్నదనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టంగా చాటుతున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థుల లక్ష్య సాధనకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని చెప్పారు.గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు కూడా విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు స్వామి,ప్రీ ప్రైమరీ సిబ్బంది పంచమి సునీత తదితరులున్నారు.

# చార్మినార్ జోన్ లో కలపండి

### పథకాలు ప్రజలకు అందేందుకు కృషి

### జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్



సిద్దిపేట, మార్చి 26(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లాని చార్మినార్ జోన్ లో కలపాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం నాడు పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డిలు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను ప్రజల్లో బలంగా తీసుకువెళ్లి, ఆ పథకాలను ప్రజలకు అందే విధంగా ఉద్యోగులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా అవార్డులలో సిద్దిపేట జిల్లాకు ఎన్నో అవార్డులు, రివార్డులు లభించాయని, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. సిద్దిపేట జిల్లా ఉద్యోగస్తులు అన్ని జిల్లాలకు ఆదర్శవంతంగా పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులను ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న కరువు భత్యాన్ని ఒకే విడతలో ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని,ప్రస్తుత ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన స్థిరీకరణ చేస్తూ నలబై శాతం ఫిట్మెంట్ను ప్రకటించాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ పలు తీర్మాణాలు చేశారు.



## సిద్ధిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

సిద్ధిపేట, మార్చి 26 ,(ప్రజాజ్యోతి): వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, బీఆర్ఎస్కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు.గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఎమ్మెల్యే హరీష్ రావు లక్ష మెజారిటీని గణనీయంగా తగ్గించామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట నుంచి పోటీ చేస్తారని హరీష్ రావు వ్యాఖ్యానించడం విడ్డూరమని, సమయం వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పోటీ చేసి విజయం సాధిస్తారన్నారు. సిద్ధిపేట ప్రజలు కల్వకుంట్ల కుటుంబ పాలనతో విసిగిపోయారని, త్వరలోనే ఆ కుటుంబానికి గుణపాఠం చెబుతారని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని, ప్రజలు ఇక ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని, రాబోయే ఎన్నికల్లో సిద్ధిపేటలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి మంత్రి పదవి పొందడం కూడా ఖాయమని అన్నారు.రాష్ట్రంలో మరింత అభివృద్ధి కోసం మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు, గయాసుద్దీన్, అర్షద్, నజ్జు, విజయ్ డానియల్, బాబా ఫరీద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికే అరైవ్ - అలైవ్

### మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### మైనర్ లకు వాహనాలు ఇవ్వద్దు

### ఈనెల 28 నుండి లోక్ అలధాత్: దుబ్బాక్ ఎస్ఐ కీర్తిరాజు





దుబ్బాక ప్రతినిధి ,మార్చి 26 (ప్రజా జ్యోతి): వాహనదారుల సురక్షిత ప్రయాణానికే పోలీస్ శాఖ అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టిందని దుబ్బాక ఎస్సై కీర్తి రాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు సురక్ష అభియాన్, రహదారి భద్రత అభియాన్-2026ను పురస్కరించుకొని గురువారం రోజున దుబ్బాక తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద స్థానిక యువత, ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు, యువకులు తప్పనిసరి భాగస్వామ్యంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలన్నారు. ప్రయాణాల సమయంలో అందరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని సూచించారు.మద్యం తాగి వాహనాలు నడపవద్దని, వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఇస్తే తల్లిదండ్రులతోపాటు ఇచ్చిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఈనెల 28 నుండి లోక్ అలాదత్

ఎవరికైనా ఏమైనా పోలీస్ స్టేషన్ సంబంధించి కేసులు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని ఎస్సై కీర్తి రాజు సూచించారు. ఈనెల 18వ తేదీ నుంచి వారం రోజులపాటు లోక్ అలా దత్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని దాని ద్వారా ఎలాంటి కేసులైన తక్షణమే పరిష్కరించబడతాయని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల బార్ అసోసియేషన్ ఎన్నికలు

### అధ్యక్షుడిగా ఆరేళ్ల వీరమల్లయ్య ఘనవిజయం



చేర్యాల, మార్చి 26 (ప్రజాజ్యోతి): తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు గురువారం చేర్యాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఆరేళ్ల వీరమల్లయ్య ఘనవిజయం సాధించి, వరుసగా రెండోసారి పీఠాన్ని దక్కించుకున్నారు.ఎన్నికల ప్రధాన అధికారి బూరుగు యాదగిరి గౌడ్, అసిస్టెంట్ ఎన్నికల అధికారి నల్లగొండ సంతోష్ పలితాలను వెల్లడించారు. ఉపాధ్యక్షుడుగా కాటం సురేందర్,జాయింట్ సెక్రటరీ గా పొన్నం సురేష్ విజయం సాధించారు.ప్రధాన కార్యదర్శిగా మెరుగు రమేష్,కోశాధికారి గుస్కా వెంకటేష్,లైబ్రరీ, స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీగా కే సౌమ్య ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన ఆరేళ్ల వీరమల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి గెలిపించిన న్యాయవాద మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. చేర్యాల కోర్టుకు రెగ్యులర్ జడ్జి నియామకం జరిగేలా చూడటంతో పాటు, కోర్టు నూతన భవన నిర్మాణం కోసం తమ కార్యవర్గం ప్రత్యేకంగా కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు

## వేగం కన్నా ప్రాణం ముఖ్యం

సిద్ధిపేట రూరల్ , మార్చి 26 ,(ప్రజాజ్యోతి):రోడ్డు భద్రతపై ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా, మోడ్రన్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఎస్ఐ ఉమేష్ ఆధ్వర్యంలో వాహనదారులు, ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.అధిక వేగం ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తూ, వేగం కన్నా ప్రాణం ముఖ్యం అని గుర్తుచేశారు. సిగ్నల్ జంపింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ఉల్లంఘనలు తీవ్రమైన ప్రమాదాలకు కారణమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణే లక్ష్యంగా

### సీసీ కెమెరాలను ప్రారంభించిన అడిషనల్ డీసీపీ



SIDDIPET SURAKSHA NETRA
Connected Villages Protected Communities

చిన్నకోడూరు, మార్చి26 ,(ప్రజా జ్యోతి):గ్రామ భద్ర తను మరింత బలోపేతం చేయడం, నేరాల నియం త్ర ణే లక్ష్యంగా చంద్లాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు అడిషనల్ డిసిపి కుషాల్కర్ తెలిపారు. చంద్లాపూర్ గ్రామంలో పది సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన అనంతరం మాట్లాడారు. ప్రతి యూనిట్ ఇన్, అవుట్ రెండు దిశలను కవర్ చేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామ ప్రజలకు మరింత భద్రత కల్పించడమే కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేర నివారణకు తోడ్పడుతుందన్నారు. గ్రామంలో సంచరించే ప్రతి వ్యక్తిపై నిఘా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్సై చంద్రమోహన్, సర్పంచ్ శేకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పోలీసుల నిఘాలో చేర్యాల

### చోరీలకు,గొడవలకు ఇక చెక్!

### పట్టణంలో 26 సీసీ కెమెరాల ఏర్పాటు

### నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అత్యవసరం

### సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్




చేర్యాల, మార్చి 26(ప్రజాజ్యోతి): నేరాల నియంత్రణలో మరియు శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచించారు.గురువారం చేర్యా ల పట్టణంలోని పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ను ప్రారంభించారు.పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్లలో పోలీసు యంత్రాంగం మరియు స్థానిక వ్యాపారుల సహకారంతో మొత్తం 26 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి మాట్లాడుతూ చోరీలు, గొడవలు మరియు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిందితుల కదలికలను సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించి, కేసులను వేగంగా ఛేదించే అవకాశం ఉంటుందని తెలిపారు. నేరగాళ్లలో భయం పెంపొందించడానికి, అసాంఘిక కార్యకలాపాలను అరిక ట్టడానికి ఈ 'నిఘా నేత్రాలు' ఎంతో దోహదపడతాయని వివరించారు.



పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపార,వాణిజ్య సంస్థల సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు.కేవలం ప్రధాన కూడళ్లలోనే కాకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్ల ముందు కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్ ,చేర్యాల ఎస్సై అపూర్వ రెడ్డి ,కొమరవెల్లి ఎస్సై తోట మహేష్,మద్దూరు ఎస్ఐ ఆసిఫ్,పోలీస్ సిబ్బందితో పాటు పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, వాణిజ్య సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయి

### ఐపీఎస్ ఆయేషా పాతిమా

### తొగుట మండలం ఘనపురంలో సీసీ కెమెరాల ఏర్పాటు

తొగుట, మార్చి 26(ప్రజాజ్యోతి):గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమా లు జరుగకుండా నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఐపీఎస్ ఆయేషా పాతిమా తెలిపారు. తొగుట మండలం ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం తొగుట సిఐ ఎస్.కే లతీఫ్ తో కలిసి ఐపీఎస్ ఆయేషా పాతిమా ప్రారంభించారు. సిద్దిపేట సీపీ ఉత్తర్వుల మేరకు సిద్దిపేట సురక్ష నేత్ర ప్రోగ్రాం లో భాగంగా తొగుట మండలం లోని ఘనపూర్ గ్రామం లో తొగుట సిఐ లాతీఫ్, ఎస్సై రవికాంత్ రావు ల ప్రాద్బలంతో ఏర్పాటు చేసిన ఐదు నూతన సీసీ కెమెరాలని ఐపీఎస్ అయేషా ఫాతిమా ప్రారంభించిన అనంతరం ఏర్పాటు






చేసిన సమావేశం ఆమె మాట్లాడుతూ నేర నిర్ధారణ, నేర నివారణ లో వాటి పాత్ర ఎంతగానో ఉంటుందని, గ్రామం లో అసాంఘిక కార్యక్రమాలు వంటివి జరగకుండా ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సిద్దిపేట సీపీ ఎంతో ప్రతిష్టత్మాకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి తమ వంతు సహాయంగా కెమెరా ల ఏర్పాటుకు సహకరించాలని సూచించారు. గ్రామం లో కెమెరాల ఏర్పాట కు సహకరించిన గ్రామ సర్పంచ్ గంగసాని రాజి రెడ్డి, పుల్లగూర్ల రాజిరెడ్డి లను శాలువాతో సన్మానించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన గ్రామ పోలీస్ అధికారి రాజేందర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మాధవి, గ్రామ ఉప సర్పంచ్ బోధనం రమేష్, మాజీ ఎంపీటీసీ కొమ్ము శరత్, వార్డు మెంబర్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపాటు

### చేర్యాల జేఏసీ నేతల అరెస్టును తీవ్రంగా ఖండించిన జనగామ ఎమ్మెల్యే

### అమరవీరుల సాక్షిగా ప్రజా గొంతుకను నొక్కేయడం అప్రజాస్వామికం



చేర్యాల, మార్చి 26 (ప్రజాజ్యోతి): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం శాంతియుతంగా పోరాడుతున్న జేఏసీ నాయకులను, విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయడంపై జనగా మ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్లోని గన్ పార్క్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యమకారులను పోలీసులు అదుపు లోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిం చారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన అమరవీరుల స్తూపం సాక్షిగా ప్రభుత్వం నిర్బంధకాండను కొనసాగించడం అప్రజాస్వామి కమని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. 'కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో మాట ఇచ్చి, నేడు ఆ హామీని గాలికొదిలేయడం చేర్యాల ప్రజలను వంచించడమే' అని విమర్శించారు. చేర్యాల ప్రాంతానికి ఉన్న అన్ని అర్హతలను పరిగణనలోకి తీసుకుని డివిజన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో నాలుగు సార్లు విన్నవించినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో తమ ఆవేదనను వెళ్లబోసుకునే హక్కు ప్రజలకు లేదా? అని ఆయన ప్రశ్నించారు. గన్ పార్క్ వద్ద అరెస్టు చేసిన జేఏసీ నేతలను, విద్యార్థులను ఎటువంటి నిబంధనలు లేకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి చేర్యాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చే వరకు బాధితుల పక్షాన అసెంబ్లీ లోపల, బయట తన పోరాటం కొనసాగుతుందని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.


## రాములోరి లగ్గానికి

# రారండోయ్...

### సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

### సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయాలు





చిన్నకోడూరు, మార్చి 26 (ప్రజా జ్యోతి):శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నకోడూరు మండలంలో నేడు నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని శ్రీరామాలయాలు పూలతోరణాలు, విద్యుత్ దీపాలంకరణలు, రంగురంగుల అలంకరణలతో భక్తులను ఆహ్లాదపరుస్తున్నాయి. రాములోరి లగ్గం కోసం ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబై, ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మండల కేంద్రమైన చిన్నకోడూరు లోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం, మాచాపూర్ లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, సలంద్రి రామలింగేశ్వర స్వామి,చంద్లాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి రంగనాయక స్వామి ఆలయాలతో పాటు ఆయా గ్రామాలలో సీతారాముల కళ్యాణం జరగనుంది. ఉదయం నుండే ఆలయాలలో ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. రామలూరి కళ్యాణాన్ని వీక్షించేందుకు రానున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాలలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కళ్యాణం అనంతరం శ్రీరామ నామాలతో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఆయా గ్రామాల్లోని పురవీధుల్లో ఊరేగించనున్నారు.

కళ్యాణాన్ని తిలకిస్తే శుభాలు.. వేద పండితులు చంద్రశేఖర శర్మ సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తే శుభాలు జరుగుతాయి. ప్రతి ఏటా కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. ఎవరికి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఏర్పాట్ల పనులను సమీక్షిస్తున్నాం. రాముల వారి కళ్యాణం భక్తి పారవశ్యానికి, హిందూ ఆధ్యాత్మిక సాంప్రదాయానికి ప్రతీతి..

### నేడు ఆంజనేయస్వామి ఆలయం వద్ద

## సీతారాముల కల్యాణోత్సవం

### కల్యాణోత్సవానికి అందరూ ఆహ్వానితులే

### సర్పంచ్ మచ్చమర్రి అనురాధ రమేష్



దౌల్తాబాద్, మార్చ్ 26 : ( ప్రజా జ్యోతి ) నేడు సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని సర్పంచ్ మచ్చమరి అనురాధ రమేష్ కోరారు . గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి రామ్లూరి కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను ఎస్సై గంగాధర అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో తీసుకు వస్తున్నట్లు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ నుండి భాజా భజంత్రీల తో ఆంజనేయస్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపం వద్దకు ఊరేగింపుగా పట్టు వస్త్రాలు తలంబ్రాలను తీసుకొస్తారని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ ఉదయం 11 గంటలకు సీతారాముల కళ్యాణం ఉత్సవానికి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాంలూరి కళ్యాణాన్ని వీక్షించి తీర్థప్రసాదాలను స్వీకరించాలని గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

## సీతారాముల కళ్యాణ వేడుకకు ముస్తాబైన

# గరుడ ఆంజనేయ ఆలయం

నంగునూరు, మార్చ్ 26 ,( ప్రజా జ్యోతి): నంగునూరు మండల పరిధిలోని తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి , కొండపాక మండలం లోని బందారం మూడు గ్రామాల శివారులో వెలసిన శ్రీ గరుడా ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం రోజు శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతా రామ రాముల కళ్యాణం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వేడుకకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మూడు గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త బెజగం నర్మద- రవీంద్ర ప్రసాద్ కోరారు. తెలంగాణలోని అతిపెద్ద 74 అడుగుల గరుడ ఆంజనేయ విగ్రహం ఈ ఆలయం లో ప్రత్యేకంగా తెలంగాణలోని మొట్టమొదటి 74 అడుగుల హనుమాన్ విగ్రహం నిర్మించి సంవత్సరం క్రితం ప్రాణప్రతిష్ట చేయడం జరిగింది. ఈ చింతగట్టు గరుడా ఆంజనేయ ఆలయం సిద్దిపేట జిల్లాలో నే ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి పొందింది . తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామిని దర్శించడం జరుగుతుంది. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఈఆలయంలో శ్రీ గరుడ ఆంజనేయ స్వామి తోపాటు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కూడా బండ సొరికేలో వెలవడం జరిగింది. ఈ ఆలయంలో పూర్వం రోజుల్లో మునులు తపస్సు చేసేవారని గ్రామ పెద్దలు చెప్పుకుంటారు. ఈ ఆలయానికి క్షేత్ర పాలకునీ గా పెద్ద నాగుపాము ప్రతి అమావాస్య, పున్నమికి ఆలయంలో ప్రాంగణంలోకి రావడం జరుగుతుందని గ్రామ ఆలయ పెద్దలు చెప్తుంటారు.







# సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

### బీజేపీ మండల అధ్యక్షురాలు దేవుడి లావణ్య నర్సింహారెడ్డి

దౌల్తాబాద్, మార్చ్26(ప్రజా జ్యోతి) : ఉపాధి హామీ పథకం నిధులతో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన బీజేపీ మం డల అధ్యక్షురాలు దేవుడి లావణ్య నర్సింహారెడ్డి. గురువారం మండల పరిధిలోని ముబారస్పూర్గ్రామంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ విజయ స్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుం దని పేర్కొన్నారు. సర్పంచ్ విజయ స్వామి మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే లక్ష్యమన్నారు. అభివృద్ధి పనుల్లో గ్రామ ప్రజల సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు బోటుక లక్ష్మణ్,నాగరాణి చంద్రంగౌడ్,కోటి శ్రీను ,గ్రామస్థులు పరశురాములు,పంజా రవిగౌడ్,బిక్షపతి,బాలా గౌడ్, పంజా అశోక్ కుమార్ తదితరులున్నారు.







# నేడే సీతారాముల కల్యాణోత్సవం




## జిల్లాలో రుణ లక్ష్యాలు పూర్తి చేయాలి

## బ్యాంకర్లకు కలెక్టర్ ఆదేశాలు

సిద్ధిపేట, మార్చి 26 ,(ప్రజాజ్యోతి):జిల్లాలో రుణ లక్ష్యాలు పూర్తి చేయాలని బ్యాంకర్లను కలెక్టర్ కే. హైమవతి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి 10,736 కోట్ల రుణాల లక్ష్యాన్ని నిర్ణయించగా, 2025 డిసెంబర్ నాటికి 68 శాతం పురోగతితో 7,309 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆయా బ్యాంకుల రుణ నిల్వలు, మార్కెట్ షేర్ ఆధారంగా ఏప్రిల్ నెలలోనే ప్రయారిటీ , నాన్-ప్రయారిటీ రుణ లక్ష్యాలను నిర్ణయించనున్నట్లు తెలిపారు. వాటిని సాధించేందుకు బ్యాంకర్లు సిద్ధంగా ఉండాలని సూచించారు.అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025-26 సంవత్సరానికి రుణాల మంజూరుకు ఏప్రిల్ 2ను చివరి తేదీగా నిర్ణయిస్తూ ఇప్పటికే ప్రకటన విడుదల చేసినట్లు చెప్పారు. సబ్సిడీతో అందించే ఈ రుణాలను నిర్దిష్ట సమయంలో లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇదే తరహాలో ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల రుణాలు, పరిశ్రమల శాఖ రుణాలు, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం డీఆర్డీఏ, మెప్మా ద్వారా మహిళా సంఘాలకు అందించే రుణాలు, అలాగే వ్యవసాయ రుణాలను కూడా నిర్ణయించిన లక్ష్యాల మేరకు అందించాలని సూచించారు .ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్అబ్దుల్ హమీద్, ఎల్డీఎం హరిబాబు, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయ్ భార్గవ్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూంపల్లి గ్రామంలో

## కూరగాయల అంగడి వేలం పాట

మిరుదొడ్డి,మార్చి 26,( ప్రజా జ్యోతి ) : అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన కూరగాయల అంగడి వేలం పాటను ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం 9:30 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణంలో నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ జన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.23,200గా ఉందని తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు రూ.1,000 డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని సూచించారు.ఈ వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, ఆసక్తి గల వ్యక్తులు సమయానికి హాజరై వేలం పాటలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలశెట్టి అనూష నందం, వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు.

## జాతీయ యోగ పోటీలకు సిద్దిపేట క్రీడాకారులు




సిద్ధిపేట, మార్చి 26 ,(ప్రజాజ్యోతి):న్యూ ఢిల్లీలో జరగనున్న జాతీయ అస్మిత యోగ పోటీలకు సిద్దిపేటకు చెందిన మనీషా, పూజిత, ప్రసన్నలు ఎంపికయ్యారు. హైదరాబాద్లో జరిగిన సౌత్ జోన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి వీరు అర్హత సాధించారు.వీడ్కోలు కార్యక్రమంలో డా. అరవింద్ కుమార్ అభినందిస్తూ, జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, శిక్షకులు సతీష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు

### భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి



మిరుదొడ్డి, మార్చి 26, (ప్రజా జ్యోతి) : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నేడు నిర్వహించనున్న సీతారాముల కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి తెలిపారు. గురువారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించిన సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రసాదం పంపిణీ,



పార్కింగ్ వంటి సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత భక్తి శ్రద్ధలతో నింపాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ఈ నెల 28 శనివారం రోజున సాయంత్రం 6 గంటలకు రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు నేరెళ్ల రాజు, విద్యాసాగర్, సాన తిరుపతి, సంజీవరెడ్డి, నందు, మంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వ ఉద్యోగులు కృషి చేస్తున్నారు

సిద్ధిపేట, మార్చి 26 ,(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అహర్నిశలు పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోని అన్ని రంగాల్లో అత్యున్నతంగా ఉండాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పటిష్టంగా ఉండాలని కృషి చేస్తున్నారని గ్యాదరి పరమేశ్వర్ తెలిపారు.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ అధ్యక్షతన పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లో గురువారం నిర్వహించారు. . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను ప్రజల్లో బలంగా తీసుకువెళ్లి, ఆ పథకాలను ప్రజలకు అందే విధంగా ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. డీఏ బకాయిల విడుదల, రిటైర్మెంట్ బకాయిల చెల్లింపు, పాత పెన్షన్ అమలు, 40% ఫిట్మెంట్, ఆరోగ్య భద్రత స్కీమ్ అమలు, ఖాళీలను పదోన్నతులతో భర్తీ చేయడం వంటి మొత్తం 20



తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# సిసి కెమెరాల ఏర్పాటుతో నేరల నియంత్రణ

### యువత క్రీడల్లో రాణించాలి

### యువత చెడు మార్గంలో కాకుండా సన్మార్గంలో నడవాలి

### దుబ్బాక సిఐ రాజేష్

దుబ్బాక ప్రతినిధి, మార్చి 26( ప్రజా జ్యోతి): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో తోడ్పడతాయని దుబ్బాక సిఐ రాజేష్ అన్నారు. గురువారం రోజున దుబ్బాక మండలం పద్మశాలి గడ్డ, మున్సిపాలిటీ







పరిధిలోని దుంపలపల్లిలో సీసీ కెమెరాలను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పద్మశాలి గడ్డ, దుంపలపల్లి గ్రామంలో యువత చెడు మార్గంగా లో తిరగకుండా ఉండాలన్నారు. భారతీయులుగా దేశం గర్వించే విధంగా ముందుకు వెళ్ళినట్లయితే యువత చెడు దారిన పడకుండా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్సై కీర్తి రాజు, పద్మశాలి గడ్డ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, దుంపలపల్లి వార్డు కౌన్సిలర్ కొల నిరోష - వెంకటస్వామి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే స్వామి వారి కళ్యాణం



దౌల్తాబాద్, మార్చ్ 26 ( ప్రజా జ్యోతి): భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. శ్రీరామ నవమి సందర్భంగా ఇందుప్రియల్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బ్రహ్మోత్స వాల్లో వివిధ మండలాల నుండి అత్యధికంగా భక్తులు వస్తుండడంతో ఇందుప్రియల్ గ్రామంలో పండగ వాతావరణం నెలకొననుంది. ఇందులో భాగంగా నిత్య పూజలతో పాటు నేడు ఉదయం 11 గంటలకు వేద బ్రాహ్మ ణ పండితుల మంత్రోత్సవలు. భక్తుల జయ జయ ధ్వనుల మధ్య స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమం గ్రామ పురవీధుల్లో ఈ నెల 31న నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. నేటి నుంచి 31 వరకు జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,

**బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం**

**ఇందుప్రియాల్ లో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ**

**31న స్వామివారి రథోత్సవం**

**బ్రహ్మోత్సవాలకు తరలిరానున్న భక్తజనం**

**ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు సుభాష్ రెడ్డి**



దేవాలయం ముందు చలువ పందిళ్లు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు. ఇందుప్రియల్ తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణం, రథోత్సవం తిలకించి విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి
- ఆలయ ధర్మకర్త అన్నా రెడ్డి గారి సుభాష్ రెడ్డి

ఇందుప్రియల్ గ్రామంలో నేటి నుంచి 31 వరకు నిర్వహించే శ్రీ



సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. తాగునీటి సౌకర్యం. చలువ పందిళ్లు. తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశామని బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం భక్తుల జయ జయ ధ్వనుల మధ్య శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ ధర్మకర్త సుభాష్ రెడ్డి అన్నారు.





## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

**గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన**

**కౌన్సిలర్లు ఉపేందర్, బాపురాజు**



గజ్వేల్ మార్చి 26(ప్రజా జ్యోతి):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ఆర్అం డ్ఆర్ కాలనీ వేములగట్టు 9,10వ వార్డుల అంగన్వా డీ కేంద్రంలో గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన 9వ వార్డు కౌన్సిలర్ ఉపేందర్, 10వ వార్డు కౌన్సిలర్ కోట బాపురాజును అంగన్వాడీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడు తూ... గర్భిణీలు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు, పండ్లు, రాగులు, జొన్నలు వంటి ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుం దని తెలిపారు. ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.అలాగే గర్భిణీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యులు సూచించిన మందులు క్రమం తప్పకుండా తీసుకోవడం అవసరమని సూచించారు.జంక్ ఫుడ్కు దూరంగా ఉండి, సమ తు ల్య ఆహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ సిబ్బంది గర్భిణీలకు పోషకాహారం ప్రాముఖ్యత, పరిశుభ్రత, మానసిక ప్రశాంతతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎం నాగమణి, కె రపద్యాం. పి భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం స్వప్న, ఆశలు బి రుపా, ఎన్ సౌందర్య, గర్భిణీలు, అంగన్వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

## జిల్లా ప్రోగ్రాం అధికారి సుప్రజ

దౌల్తాబాద్,రాయపోల్.మార్చి 26: ( ప్రజా జ్యోతి) గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యవం తంగా ఉండగలరని జిల్లా ప్రోగ్రాం అధికారి సుప్రజ పేర్కొన్నారు. బుధవా రం రాత్రి రాయపోల్ మండల కేంద్రంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్, క్రై ఆర్గనైజేషన్, మాత శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడి సేవలపై కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం అందజేస్తోందని తెలిపారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా పెరుగుతారని, అందుకే గర్భిణీలు తప్పని సరిగా సమయానికి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. బాలింతలు కూడా శిశువుకు తగినంత పాలు అందించేందుకు తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయని, చిన్న వయస్సులోనే పిల్లలలో పాఠశాలకు వెళ్లే అలవాటును పెంపొందిస్తున్నాయని తెలిపారు. ఆటలు, పాటలు, బొమ్మల ద్వారా పిల్లలలో నేర్చుకునే ఆసక్తిని పెంచేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.పిల్లలలో శారీరక, మానసిక వికాసం సమతుల్యంగా ఉండేలా అంగన్వాడీ టీచర్లు కృషి చేస్తున్నారని చెప్పారు.ప్రతి నెల పిల్లల బరువును తూకం వేస్తూ వారి ఎదుగుదలపై నిఘా ఉంచుతున్నామని, పోషకాహార లోపాలు ఉంటే తల్లిదండ్రులకు సూచనలు





ఇస్తూ అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆహారంపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముందు కళాకారులు అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యత, ఉచిత విద్య, బాలల హక్కులపై నృత్యాలు, జానపద గేయాలు, నాటికల రూపంలో సందేశాలు అందించి గ్రామ ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా, గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, బ్లాక్ కోఆర్డినేటర్ భాస్కర్, సౌత్ ఎవల్యూయేషన్ హెడ్ భవ్య, సీఆర్పీలు సుమతి ,అంజలి,అంగన్వాడీ టీచర్లు ఆగమ్మ, రేఖ,పద్మ,సంతోష, రాధ, గ్రామ పెద్దలు, మహిళలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా కిరణ్ సాగర్ విజయం



గజ్వేల్ మార్చి 26(ప్రజా జ్యోతి):సిద్దిపేట జిల్లా గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో కిరణ్ సాగర్ భారీ విజయం సాధించారు.సమీప ప్రత్యర్థికి 18 ఓట్లు కిరణ్ సాగర్ కు 52 ఓట్లు రావడంతో కిరణ్ సాగర్ ను బలపర్చిన వారు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లాయర్ కిరణ్ సాగర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరస్తు, గజ్వేల్ బార్ అసోసియేషన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. వైఎస్ ప్రసిడెంట్ నరేష్, జనరల్ సెక్రెటరీ కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ ఉమారాణి, చేసిన స్పోరట్స్ అండ్ లైబ్రరీ ఎం డి అబ్దుల్ గఫర్, ట్రెజరర్ అశోక్, సీనియర్ లాయర్స్, నూతన కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



గజ్వేల్ మార్చి 26(ప్రజా జ్యోతి): విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గజ్వేల్ డివిజన్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కుమార్ అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్,మెస్ కాస్మోటిక్ చార్జిలను వెంటనే విడుదల చేయాలన్నారు.చలో అసెంబ్లీ పిలుపునివ్వగా ఎస్ఎఫ్ఐ నాయకులు పైన నిర్బంధం ప్రయోగించి ఎక్కడికి అక్కడ అరెస్టు చేయించి ప్రశ్నించే గొంతులను నొక్కి వేయాల ని నిర్బంధం ప్రయోగించిన ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి. ఈ ప్రభుత్వ వైఖరి ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. విద్యార్థుల పట్ల విద్యారంగం పట్ల ఇలానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో అనేక ఉద్యమాలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు నందిని, భవ్య, శృతి, అఖిల, నాయకులు నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు




గజ్వేల్ మార్చి 26(ప్రజా జ్యోతి): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో నీ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్లో శ్రీరాముడి జన్మదినా వేడుకలను విద్యార్థులతో కలిసి ప్రిన్సిపల్ కాటరాయప్ప నిర్వహించారు. విద్యార్థుల తో మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మానికి ప్రతీక, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని ఆయన జీవితం మనకు ఎలా మంచిగా ఉండాలో, ఎలా బాధ్యతగా జీవించాలో నేర్పిస్తుందనిమీరు కూడా శ్రీరాముడిలా సత్యం, ధర్మం, క్రమశిక్షణ, గౌరవం వంటి విలువలను పాటిస్తూ తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలన్నారు.ఈ పవిత్ర రోజున, మనమందరం చెడు అలవాట్లను వదిలి, మంచి మార్గంలో నడవాలని చదువులోనే కాదు, మంచి గుణాల్లో కూడా ముందుండాలని ఆశిస్తున్నాను. శ్రీరాముని ఆశీస్సులతో మీరు అందరూ సంతోషంగా, విజయవంతంగా ఉండాలని కోరుతున్నాము.

# పెట్రోల్ గ్యాస్ కొరతలు నివారించాలి సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



గజ్వేల్ మార్చి 26(ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లాలో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా పెట్రోలు వంట గ్యాస్ కొరత నివారించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో ఎక్కడ చూసినా పెట్రోల్ బంకులు నో స్టాక్ బోర్డుతో దర్శనమిస్తున్నాయని దీంతో పెట్రోల్ దొరకక పరిశ్రమలో పనిచేసే కార్మికులు, రోజువారి కూలీలకు పెట్రోల్ అసౌకర్యంగా మారిందని అన్నారు. వంటగ్యాస్ గత పది రోజులుగా బుకింగ్ కావడం లేదని ప్రజలు గ్యాస్ ఆఫీస్ లోకి వెళ్లిన పైనుండి కింగ్ కావడంలేదని గ్యాస్ ఆఫీస్ అధికారులు తెలపడం జరుగుతుందని అన్నారు. పట్టణాలలో వంటకు గ్యాస్ లేకుండా ఉండే పరిస్థితి లేదన్నారు. పాతకాలం వలె పట్టణాల్లో కట్టెల పొయ్యిలు పెట్టుకునే పరిస్థితి లేదని గ్యాస్ లేకుంటే ఇంటి యజమానులు కిరాయి దారులను వెళ్ళగొట్టే పరిస్థితి ఉందని, కుటుంబంలో మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.వాణిజ్య సిలిండర్ అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు. రోజువారీ వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ లేకపోవడం ఫలితంగా టీ, టిఫిన్ రేట్లు పెరిగాయని దీంతో సామాన్య ప్రజలకు జేబులకు చిల్లీ పడుతుందని ధరలు పెరిగి ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రకటనలకు పరిమితం కాకుండా పెట్రోల్ గ్యాస్ డీజిల్ ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు.



# వైభవంగా స్వామి వారి ఎదుర్కోళ్లు

### ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నేడు కళ్యాణం



దుబ్బాక, మార్చి 26(ప్రజా జ్యోతి): సమస్త ప్రజానీకానికి, భక్తులకు ఆదర్శప్రాయులైన శ్రీ సీతా రామచంద్ర స్వాముల కళ్యాణ ఘట్టానికి దుబ్బాకలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ అన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా స్థానిక శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం వద్ద సీతారాముల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా గురువారం నాడు సాయంత్రం 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ వారి గృహం నుండి స్వామి, అమ్మ వార్ల ఎదుర్కోళ్లు భాజా భజంత్రీల మధ్య ఘనంగా నిర్వహించారు. కాగా కళ్యాణం నేడు ఉదయం 9:11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని సూచించారు.



# హార్వెస్టర్ మిషన్ లో చీర చిక్కుకొని మహిళకు గాయం

దౌల్తాబాద్, మార్చ్ 26: ( ప్రజా జ్యోతి): హార్వెస్టర్ మిషిన్ లో చీర కొంగు చిక్కుకొని మహిళ కాలుకు గాయం ఆయన సంఘటన మండల పరిధిలోని ముబారస్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎండి చాంద్ బి తమ వ్యవసాయ పొలం వద్ద అహ్మద్ నగర్ గ్రామంలో హార్వెస్టర్ మిషన్ తో మొక్కజొన్నలు పడుతున్న క్రమంలో ఆమె చీర కొంగు మిషన్లో తట్టుకొని ఎడమ కాలుకి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే అక్కడి ఉన్న స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాను, ప్రకాష్ ,పైలట్ నర్సింలు వెంటనే అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ గజ్వేల్ కి తరలించారు. స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించిన 108 దౌల్తాబాద్ అంబులెన్స్ సిబ్బందికి బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.





